# రెవెన్యూ సంస్కర్త

## కేసీఆర్ (పాలనా దీర్ఘదర్శి)

అనేక పాలనా సంస్కరణలకూ నాంది పలికారు కేసీఆర్. కొత్త జిల్లాలు, మండలాలు, పంచాయతీలు ఏర్పాటు చేశారు. సమీకృత కలెక్టరేట్ భవనాలతో ప్రజల వద్దకే పాలన తెచ్చారు. నూతన పోలీసు కమిషనరేట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రజాభద్రతను మెరుగుపర్చారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి పైరవీ, అవినీతికి తావులేకుండా చేశారు. కొత్తగా 76 పురపాలక సంఘాలు, 7 మునిసిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారాన్ని చూపారు. ఆస్తిపన్నులో రాయితీలు ప్రకటించారు. పరిపాలన, పంచాయతీరాజ్ శాఖలను బలోపేతం చేశారు.





## మొదటి సాలార్ జంగ్ (పాలనా మార్గదర్శి)

నిజాంల పాలకవర్గంలో మొదటి సాలార్‌జంగ్‌కు (అసలు పేరు నవాబ్ తురబ్ అలీఖాన్) గౌరవనీయ స్థానం ఉండేది. హైదరాబాద్ రాజ్యం ఆర్థికంగా, పాలనాపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో.. దివాన్‌గా బాధ్యతలు చేపట్టారు సాలార్‌జంగ్. అత్యంత సమర్థతతో పరిస్థితులను చక్కదిద్దారు. భూమిశిస్తు విధానంలో మార్పులు చేసి, సర్కారు ఆదాయాన్ని పెంచారు. రాజ్యాన్ని జిల్లాలు, సుబాలుగా విడగొట్టి చక్కటి పాలనకు మార్గం వేశారు. సుబాకు సుబేదార్, జిల్లాకు అవ్వల్ తాలూక్‌దార్ (కలెక్టర్), తాలూకాలో పన్నుల వసూలుకు తహసీల్దార్‌ను నియమించారు. సరికొత్త పోలీసు వ్యవస్థకు బీజాలు వేసి శాంతిభద్రతలు కాపాడారు. 1853-1883 మధ్య కాలంలో ఆయన ఆధునిక పాలన అంటే ఏమిటో చూపించారు.

# వైద్యవిద్యకు పెద్దపీట

## కేసీఆర్ (ఆరోగ్య తెలంగాణ)

'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అని భయపడిపోయే పరిస్థితి నుంచి రాష్ర్టాన్ని 'ఆరోగ్య తెలంగాణ'గా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే నాటికి మనకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఐదు మాత్రమే. కేసీఆర్ హయాంలో 21 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారు. మరో ఎనిమిది కాలేజీల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. జిల్లాకో నర్సింగ్, పారా మెడికల్ కాలేజీ స్థాపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏటా 10 వేల మంది వైద్యులను తయారుచేసే 'డాక్టర్ల కార్ఖానా'గా తెలంగాణను మార్చారు.








## విలియం బెంటింక్ (ఆసియాలో తొలి హాస్పిటల్ నిర్మాత)

ఆసియా మొత్తానికి తొలి వైద్య విద్యాలయమైన కలకత్తా మెడికల్ కాలేజీని 1835లో లార్డ్ విలియం బెంటింక్ కట్టించారు. ఆధునిక వైద్య పద్ధతులు, బోధనలను ఈ కాలేజీ అందుబాటులోకి తెచ్చింది. పొరుగు దేశాల విద్యార్థులూ వచ్చేవారు. బ్రిటిష్ భారతదేశానికి తొలి గవర్నర్ జనరల్ అయిన బెంటింక్ సంక్షేమంలో, విద్యారంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. విద్యాసంస్థలు, న్యాయస్థానాల్లో పర్షియన్ స్థానంలో ఆంగ్ల భాషను తీసుకొచ్చింది కూడా ఈయనే. ఈ నిర్ణయం విప్లవాత్మకం.